www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 9 మే 2024 | 8 పేజీలు

వైఎస్‌ఆర్

అన్నమయ్య

కడప 'ఉక్కు' ఊసేది?

- 'సీమ' రైతులకు ప్రోత్సాహాన్ని అందిస్తాం
- 'అన్నమయ్య' బాధితులను ఆదుకుంటాం
- ప్రజాగళం వికసిత భారత్ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

ప్రజలకు అభివాదం తెల్పుతున్న మోడీ, కూటమి అభ్యర్థులు, నాయకులు

ప్రజాశక్తి-పీలేరు/కలికిరి

రాష్ట్ర విభజన హామీల్లో రాయలసీమకు అత్యంత ముఖ్యమైన హామీ కడప ఉక్కు పరిశ్రమ గురించి కనీసం ఇసుమంత కూడా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రసావన చేయలేదు. బుధవారం అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సైనిక్ స్కూల్ సమీపంలో ప్రజాగళం వికసిత భారత్ - వికసిత ఆంధ్ర పేరుతో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా మోడీ చేసిన ప్రసంగంలో రాష్ట విభజన హామీలైన రాష్టానికి ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన స్పెషల్ డెవలప్ మెంట్ నిధులు, రైల్వే జోన్ వంటి హామీలను ప్రస్తావనకునోచుకోలేదు. సరికదా రాయలసీమ అభివృద్దే నాకల, రాష్టాభివృద్దే నా ఆకాంక్ష అనడం విస్మయాన్ని కలిగించింది. కడప-బెంగళూరు రైల్వేలైన్ కడప ఎయిర్‌పోర్టుకు మౌలిక వసతులు కల్పస్తామని ముక్తసరిగా ప్రస్తావించడం మినహా ఎటువంటి హామీలు ఇవ్వకపోవడం గమనార్హం. రాయలసీమలో ఎన్నో ఖనిజాలు, ప్రకృతి వనరులకు నిలయమని, విహార, తీర్థ యాత్రా స్థలాలకు ప్రసిద్ది చెందిందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు కష్టపడేతత్వముందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని రాయలసీమ రైతుల ఉత్పాదకతను ప్రోత్సాహిస్తూ ఇక్కడ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సహకరిస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్దే తన లక్ష్యమని, రాష్ట్రాన్ని రాయలసీమ ముఖ్యమంత్రి పాలిస్తున్నన్నా ఇక్కడ అభివృద్ధి జరగలేదని, చరిశ్రములు కూడా రాలేదని విమర్శించారు. కనీసం రైతులకు సాగునీరు కూడా అంది ఇవ్వలేదని ఆరోపించారు. ఈ రాష్ట ప్రజల పరిస్థితులు మారాలంటే డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యమని తెలిపారు. ఇక్కడి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగక పోగా రౌడీయిజం, మాషియాలకు అండగా నిలిచిందని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరించిందని 2లో

పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

4,5లో

విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా మారుద్దాం

8లో

వైఎస్‌ఆర్‌కు, జగన్‌కు పొంతనే లేదు

కడప ఉక్కు శంకుస్థాపనకే పరిమితం చేసిన జగన్

ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

వేంపల్లె : ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

ప్రజాశక్తి-చక్రాయపేట/వేంపల్లె/పులివెందుల టౌన్

కడప స్టీల్‌ప్లాంట్ వైఎస్‌ఆర్ కల అని, వైఎస్.జగన్ ఆ ప్రాజెక్టును కేవలం శంకుస్థాపనలకే పరిమితం చేశారని పిసిసి అధ్యక్షులు వైఎస్. షర్మిల పేర్కొన్నారు. బుధవారం ఆమె చక్రాయపేట, వేంపల్లె మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ తన అన్న కాబట్టి ఎన్నికల్లో ఇచ్చే డబ్బు అంతా తన గెలుపుకోసమే ఇస్తున్నారని పేర్కొన్నారు. అందరూ ఆ డబ్బు తీసుకుని తనకు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఎంపీ అవి నాష్‌రడ్డి ఏనాడైనా జిల్లా ప్రజల కోసం పని చేశారా అని ప్రశ్నించారు. కడప స్టీల్ ప్లాంట్ జిల్లాకు వచ్చి ఉంటే జిల్లా నిరుద్యోగులకు లక్షల్లో ఉద్యోగాలు వచ్చేవని పేర్కొన్నారు. ఎంపీగా అవినాష్ రెడ్డికి స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై బాధ్యత లేదా అన్నారు. ఒక రోజు కూడ పార్లమెంట్‌లో పోరాటం చేయలేదని చెప్పారు. సిబిఐ కేసులకు తప్పా ఎంపీ అవినాష్ రెడ్డి ఢిల్లీకి పోరని విమర్శించారు. వైఎస్ జగన్ కడప స్టీల్ శంకుస్థాపన ప్రాజెక్ట్‌గా మార్చారని చెప్పారు. సొంత నియోజక 2లో

గాలివాన బీభత్సం

- ఉరుములతో కూడిన వర్షం
- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- కూలిన మట్టిమిద్దె
- అరటి పంటలకు దెబ్బ
- చల్లబడిన వాతావరణం.. ఉపశమనం పొందిన ప్రజలు

రైల్వేకోడూరు : నేలకూలిన అరటిపంటను చూపుతున్న రైతు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉమ్మడి జిల్లాలో గాలివాన బీభత్సం సృష్టించాయి. మంగళవారం సాయంత్రం నుంచే ఈదురగాలులతో ప్రారంభమై.. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. కొన్ని చోట్ల పిడుగులు కూడా పడ్డాయి. ఈదురు గాలులకు ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లింది. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరులో సుమారు 75 ఎకరాల్లో అరటి పంట నష్టం వాటిల్లింది. విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. పొలాల్లో నీళ్లు నిలవడంతో పశువుల మేత తడిసిపోయింది. మరో ప్రాంతంలో మట్టిమిద్దె కూలింది. ఇదీలా ఉండగా ఇప్పటి వరకు ఎండ వేడిమితో.. ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు వర్షం రాకతో ఉపశమనం పొందారు. చల్లటి వాతావరణాన్ని ఆస్వాధించారు.

73 ఎకరాలలో అరటి పంట నష్టం

రైల్వేకోడూరు : నియోజకవర్గంలో గత రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించడంతో దాదాపు 73 ఎకరాలలో అరటి పంట నష్టం జరిగిందని ఉద్యానవన శాఖ అధికారి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు మండలంలోని ఎస్.ఉప్పరపల్లె, చియ్యవరం గ్రామాలలో 20 ఎకరాలలో, ఓబుల వారిపల్లె మండలంలోని వై.కోట, గాదెల గ్రామాలలో 50 ఎకరాలు, పుల్లంపేట మండలంలోని అప్పరాజుపేటలో మూడు ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలి పారు. ఈ మేరకు పంట నష్టానికి సంబంధించి అంచనాలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపుతున్నామని తెలిపారు.ప్రతి ఏడాది పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలతో తీవ్ర నష్టానికి గురవుతున్నామని ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. **బి.కొత్తకోట :** మండలంలో కుండపోత వర్షం కురిసింది. మంగళవారం రాత్రి సమయంలో కురిసిన భారీ వర్షానికి, పట్టణంలోని పలు దుకాణాలు, పురాతనమైన చెన్నకేశవ స్వామి ఆలయం నీటి మునిగింది. గతంలో 2021లో రాత్రి వేళలో కురిసిన భారీ వర్షంతో నీటి మునుగుతుందని ఆలయ అర్చకులు కేశవస్వామి తెలిపారు. దేవాదాయ శాఖ వారు ప్రత్యేక దృష్టి వహించి ఆలయ నిర్మాణంలోకి నీరు రాకుండా ఆలయ పరిసరాలు ఎత్తు పెంచే విధంగా మరమ్మతులు చేపించాలని ఆయన కోరారు.

చాపాడు : కూలిన మట్టి మిద్దె

వడగండ్ల వాన..

బి. కోడూరు : మండలంలోని పది పంచాయతీల్లో మంగళవారం అర్ధరాత్రి కురిసిన వడగండ్ల వానకు రోడ్లపై నీళ్లు నిలిచాయి. ఆయా గ్రామాల్లో రహదారి వెంబడి ఉన్న నీడనిచ్చే చెట్లు విరిగిపోయి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. కొన్ని చోట్ల విద్యుత స్థంభాలు నేలకొరిగాయి. దీంతో కొద్దిసేపు విద్యుత్ అంతరాయం 2లో

11న కడపకు రాహుల్ గాంధీ రాక

ప్రజాశక్తి - కడప



కడప జిల్లా కేంద్రమైన కడప నగరానికి ఈనెల 11న కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ రానున్నారు. ఇప్పటికే స్థానిక బిల్టప్ సర్కిల్ వద్ద ఉన్న పుత్త ఎస్టేట్ మైదానంలో బహిరంగ సభకు పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. వేసవి దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటంతో పూర్తిస్థాయిలో పైకప్పుతో పాటుగా ఇతరత్రా శీతల యంత్రాలు అన్ని సదుపాయాలు కల్పించనున్నారు. ఈనెల 13వ తేదీన ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాహుల్ గాంధీ రాక ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా బుధవారం బహిరంగ సభ ఏర్పాట్లను కడప నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అఫ్జల్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, షర్మిల ప్రత్యేక బృందం ప్రతినిధి సతీష్ ఇతర నేతలు సందర్శించి పనులను పర్యవేక్షించారు.

నేడు రాజంపేటకు జగన్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గురువారం రాజంపేటకు రానున్నాను. పట్టణంలోని పాతబస్టాండ్‌లో నిర్వహించబోయే బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు పట్టణానికి చేరుకుని పాతబస్టాండ్‌లో బహిరంగ సభలో పాల్గొంటారని, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. .

ప్రజాశక్తి

వైఎస్ఆర్‌కు, జగన్‌కు...

(మొదటిపేజీ తరువాయి) వర్గంలో జగన్ ఇచ్చిన హామీలు నెరవేరలేదని చెప్పారు. పులివెందుల మైక్రో ఇరిగేషన్ పథకం అన్నారే తప్ప తట్టెడు మట్టి తీయలేదని వాపోయారు. గండికోట రిజర్వాయర్ 365 రోజులు నీళ్ళు ఉండేలా చూస్తా అని చెప్పి ఒక్క హామీ నెరవేరలేదని చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ జలయజ్ఞం కింద 54 ప్రాజెక్టులు కట్టారని చెప్పారు. పెండింగ్ లో ఉన్న 42 ప్రాజెక్టులకు వారసుడైన జగన్ పాలనలో దిక్కులేదని విమర్శించారు. ఐదేళ్ళ సిఎంగా ఉండి ఎంతో చేయాలని, కనీసం చదువుకున్న బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగులను మోసం చేశారని వాపోయారు. వైఎస్ఆర్‌కు, జగన్‌కు పొంతనే లేదని పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన వ్యక్తి వైఎస్ఆర్ అన్నారు. 5 ఏళ్లలో జగన్ శంకుస్థాపనలు చేయడం తప్పా ఏమి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. మద్య నిషేధం అని మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ఏ బ్రాండ్ అమ్మితే అదే కొనాలని విమర్శించారు. మద్యం అమ్మకాల పేరుతో మాఫియా రాజ్యం ఏలుతున్నారని విమర్శించారు. వివేకా తండ్రి తర్వాత తండ్రి అంతటి వాడని.. ఆయన్ను హత్య చేస్తే ఈ రోజు వరకు సమాధానం లేదని చెప్పారు. సిబిఐ విచారణ అంటే జగన్ కి ఎందుకు భయం అన్నారు. న్యాయం కోసం సునీత తొక్కని గడప లేదని వాపోయారు. ఐదేళ్ళ పోరాటం చేస్తున్నా న్యాయం లేదని అన్నారు. ప్రజా కోర్టులో న్యాయం కోసం వచ్చామని.. మీ ఆడబిడ్డలుగా అడుగుతున్నా న్యాయం చేయండి అని ఆమె ప్రజలను వేడుకున్నారు. కొంగు చాపి న్యాయం అడుగుతున్నా న్యాయం చేయండని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కోరారు. ఈనెల 13న నిర్వహించబోయే ఎన్నికల్లో కడప ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా ధ్రువకుమార్ రెడ్డిని గెలిపించేందుకు హస్తం గుర్తుకు రెండు సార్లు బటన్ నొక్కాలని షర్మిలా కోరారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్ వివేకా కుమార్తె సునీత, కాంగ్రెస్ నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

కడప 'ఉక్కు' ఊసేది?..

(మొదటిపేజీ తరువాయి) తెలిపారు. ఇసుక దూషియాను ప్రోత్సహించిన ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయి ప్రజల మృతికి, ఆస్తి నష్టానికి కారణమైందని ఆరోపించారు. ఇక వైసిపి ఆటలు సాగవని, కౌంట్ డౌన్ మొదలైందని హెచ్చరించారు.

మాజీ సిఎం, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అటు గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఇటు దేశ ప్రధానిగా దశాపాబ్దాల పాటు వనిచేసి అవినీతి రహిత నేతగా నరేంద్రమోడీ పేరు తెచ్చుకున్నారు. కోవిడ్ కష్టకాలంలో వ్యాక్సినేషన్ కోట్లమందికి ఉచితంగా అందించిన ఘనత ఆయనదన్నారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా మోడీదేనని కొనియాడారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగుగంగ ప్రాజెక్టును తీసుకు వచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కుతుందని తెలిపారు. పదేళ్ల మోడీ పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశం ముందుకు వెళుతూ సూపర్ పవర్‌గా ఎదుగుతోందని చెప్పారు.

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో హిందూ ధర్మం నాశనం చేస్తూ దేవాలను కూలగొడుతోందని, తిరుకుల పవిత్రతకు భంగం కల్గిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో పీలేరు, తంబళ్లపల్లె, రాయచోటి, శ్రీకాళహస్తి, పుంగనూరు టిడిపి అభ్యర్థులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, బొజ్జల సుధీర్‌రెడ్డి, చల్లాబాబు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ వసువులేటి హరిప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ పాల్గొన్నారు.

నేడు చాంద్ పీర్ గుంబద్ దర్గా నషాన్ ఉత్సవాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరం రహమతుల్లా వీధిలో వెలసివున్న చారిత్రాత్మకమైన చాంద్ పీర్ గుంబద్ దర్గా నషాన్ ఉత్సవాల కార్యక్రమాన్ని ఈ నెల 9న గురువారం రాత్రి ఘనంగా నిర్వహిస్తున్నామని దర్గా ముతవల్లి అమీరున్నిసా ఒక ప్రకటనలో తెలిపారు. దర్గా ఆవరణంలో జెండా నషాన్ ఉత్సవాలు నిర్వహించి, ఫాతెహా చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తాదులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. కావున భక్తులు, ముస్లిం ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

గాలివాన బీభత్సం..

(మొదటిపేజీ తరువాయి) ఏర్పడింది. వాన వల్ల ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదు.

కూలిన మట్టిమిద్దె

చాపాడు : మండల పరిధిలో మంగళవారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పెద్ద శబ్దంతో కూడిన ఉరుములతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వర్షం కూడా ఒక మోస్తరుగా కురిసింది. ఉరుములు, మెరుపుల తాకిడికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. ఖాళీగా ఉన్న పంట పొలాల్లో నీరు నిలిచింది, పశువులకు మేతకు ఇబ్బంది ఉండదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షానికి గుంతచియ్యపాడు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున వర్షానికి గొర్ల పెద్దతిరుపాల్‌కు చెందిన మట్టిమిద్దె ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ సంఘటనలో ఇంటిలో ఉన్న జయచంద్రకు గాయాలయ్యాయి. ఇంటిలోని సామగ్రి పూర్తిగా దెబ్బతిన్నాయని, సుమారు రూ.రెండు లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. గ్రామాలలో విద్యుత్‌స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి.

విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం

చెన్నూరు : మంగళవారం రాత్రి 11 గంటల నుంచి చెన్నూరు మండల వ్యాప్తంగా మెరుపుల శబ్దాలతో భారీ వర్షం కురిసింది. పెనుగాలుల తాకిడికి చెన్నూరు రామనపల్లి ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోవడం విరిగిపోయాయి. విద్యుత్ తీగలు తెగిపోవడంతో మంగళవారం రాత్రి 11:30 గంటల నుంచి బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు చెన్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ తీవ్ర అంతరాయం కలిగింది. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకు భారీ వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా 75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు మండల రెవెన్యూ అధికారులు చెప్పారు. భారీ వర్షం పెనుగాలులు తాకిడికి అనేక చోట్ల చెట్లు విరిగిపడటం చోటు చేసుకుంది. భారీ వర్షం కారణంగా అనే ఒక చోట్ల రోడ్లు జలమయ్యాయి. చెన్నూరు భవాని నగర్ లోని రోడ్డు వేయకపోవడం డ్రెయినేజీ ఏర్పాటు చేయక పోవడంతో వర్షం నీరు రోడ్డును ముంచెత్తింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు భారీ వర్షంతో ఉపశమనం లభించింది.

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

సింహాద్రిపురం : మండలంలో మంగళవారం రాత్రి వీచిన భారీ గాలులకు విద్యుత్ శాఖకు నష్టం సంభవించింది. మండల పరిధిలోని కడప నాగయ్యపల్లె, కోరగుంటపల్లె, అంకాలమ్మ గూడూరు తదితర గ్రామాలలో దాదాపు 45 విద్యుత్ స్తంభాలు, నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయి. దీంతో మూడు గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ గాలుల కారణంగా నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్లను పులివెందుల రూరల్ ఎడిఇ జి. సుధాకర్‌రెడ్డి, ఎఇ సుబ్రహ్మణ్యం పరిశీలించారు.

రోడ్డుపై నేలకొరిగిన విద్యుత్ స్తంభం

తెలుగు యువత నగర ఉపాధ్యక్షులుగా మూర్తి దుర్గాకుమార్

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగు యువత నగర ఉపాధ్యక్షుడిగా మూర్తి దుర్గా కుమార్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దుర్గా కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తానని పేర్కొన్నారు. యువతను టిడిపి వైపు నడిపిస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్, బాలకృష్ణ, వెంకటేష్, ఆకుల గోపి పాల్గొన్నారు. **టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎద్దుల శంకర్‌ను** నియ మించారు. నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు శ్రీ నివాసరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎద్దుల శంకర్ జిల్లా అధికార ప్రతినిధి చెన్నం శెట్టి మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అందురి రామ్ ప్రసాదరెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి బాబుకు, ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విభిన్నప్రతిభావంతులను మోసం చేసిన జగన్

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎం జగన్మోహన్ రెడ్డి విభిన్న ప్రతిభావంతులను మోసం చేశారని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కడప 48వ డివిజన్ రామ రాజుపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి, ఎంపీ భూపేష్‌రెడ్డిని బలపరుస్తున్నట్లు పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు ఏ పథకాలు అందని పరిస్థితికి తీసుకువచ్చారని విమర్శించారు. వికలాంగులకు రుణాలు, పెన్షన్ పెంపుదల లో, వివాహ ప్రోత్సాహం బహుమతి రూ.1,50,000 వేలు పెంచుతా అని చెప్పి చదువుతో సంబంధం పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఒక రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. ఇంటి స్థలాలు ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మాతయ్య మాదిగ, 48, 28 డివిజన్ బూత్ ఇన్‌ఛార్జి పి. సుధాకర్ యాదవ్, మహిళా అధ్యక్షులు ఈశ్వరయ్య, ఐయవారమ్మ, నరసింహులు, గంగన్న, సంతోష్, రామ్మోహన్, వెంకటేష్, సూరమ్మ, భాగ్యమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.

హెన్రీడోనెంట్ జయంతి

కడప అర్బన్ : ప్రపంచ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హెన్రీ డోనెంట్ జయంతిని రెడ్ క్రాస్ సొసైటీలో నిర్వహించారు. బుధవారం డోనెంట్ హెనరీ చిత్ర పటానికి స్పెషల్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దాతలను, సేవా వాలంటీర్లను సమీకరించడంలో హెన్రీ కృషిని గుర్తించి నోబెల్ బహుమతి అందించాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలలో రెడ్ క్రాస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొంటున్నారన్నారు. దాహార్తులకు చల్లటి మజ్జిగ, మినరల్ వాటర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్. యశస్వి, సొసైటి సిబ్బంది,సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన స్టడీ మెటీరియల్‌తో దూరవిద్య

ప్రజాశక్తి - కడప అర్బన్

అత్యంత నాణ్యమైన సిలబస్‌తో యోగి వేమన విశ్వవిద్యాలయం దూరవిద్య అందిస్తోందని స్టడీ మెటీరియల్‌తో సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ సంచాలకులు ప్రొఫెసర్ కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన తన ఛాంబర్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్లు, సభ్యులతో సమావేశమయ్యారు. స్టడీ మెటీరియల్ రూపకల్పన త్వరితగతిన జరగాలని సభ్యులకు సూచించారు. అనంతరం ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైవీయు దూరవిద్యకు సంబంధించి మొదటి సెమిస్టర్ స్టడీ మెటీరియల్ 48 టెక్స్ట్ బుక్స్ రూపకల్పన చేశారని తెలిపారు. ప్రామాణికత గల ఐఎస్‌బిఎన్ నంబర్‌తో స్టడీ మెటీరియల్ వచ్చిందన్నారు. రెండు , మూడు, నాలుగు సెమిస్టర్ల స్టడీ మెటీరియల్ తయారీ గురించి చర్చించారు. త్వరితగతిన మెటీరియల్ అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెగ్యులర్, ఆన్లైన్, దూరవిద్య కోర్సుల్లో సమానమేనన్నారు. ప్రభుత్వం కూడా మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రెగ్యులర్ కోర్సుల తీరులోనే మిగిలిన వాటికి సెమిస్టర్ విధానం అమలవుతుందన్నారు. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం విద్యార్థి కేంద్రీకృతంగా విద్య వచ్చిందన్నారు. ప్రతి విద్యార్థి డిగ్రీ పీజీ రెగ్యులర్ కోర్సులతో పాటు దూరవిద్య కోర్సులను ఒకే అకడమిక్ ఇయర్‌లో చదువుకోవచ్చన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో రెండింటికీ సమాన విలువ ఉంటుందని స్పష్టం చేశారు. వైవీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథ్ రెడ్డి, దూరవిద్య సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీధర్ బాబు, హ్యూమానిటీస్ డీన్ ఆచార్య తప్పెట రాంప్రసాద్ రెడ్డి, సీనియర్ ప్రొఫెసర్లు ఆచార్య పి పద్మ, ఆచార్య కంకణాల గంగయ్య, ఆచార్య ఎన్ ఈశ్వర రెడ్డి, రమాదేవి, అనిత, వినోదిని, మెర్సీ విజేత , సహ ఆచార్యులు పాల్గొన్నారు.

10న క్రీడాకారుల ఎంపిక

కడప : ఈనెల 10న కడపలోని వైఎస్ రాజారెడ్డి ఏసిఏ స్టేడియంలో ఉన్న క్రికెట్ నెట్స్‌లో ఏపిఎల్ -2024 సీజన్-3 మ్యాచ్‌లలో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నామని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) కార్యదర్శి గోపినాథ్ రెడ్డి, ఎసిఎ సౌత్ జోన్ కన్వీనర్ ఏ. రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఎంపికల్లో కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు ఈ ఐదు జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 10 న ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు, మధ్యాహ్నం 2 :30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు రెండు సెషన్లు ఎంపికలు నిర్వహిస్తారు. పై తెలిపిన ఐదు జిల్లాలకు సంబంధించిన క్రికెట్ క్రీడాకారులు http://15.206.63.242/ACA/ APLPlayer Registration లింకులో తమ పేర్లతో పాటు పూర్తి వివరాలను ఈనెల 9న సాయంత్రం ఐదు గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.

'అన్నమాచార్య'లో ఫేర్‌వెల్‌డే

చింతకొమ్మదిన్నె : స్థానిక కడప రాయచోటి రింగ్ రోడ్డులోని అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఫేర్ వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత చేతుల్లోనే భవిష్యత్తు ఉంటుందని, ఎవరైతే క్రమశిక్షణతో ఉండి పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అంకితభావం కలిగి ఉంటారో వారి అనుకున్న లక్ష్యాలను, గమ్యాలను చేరుకుంటారని పేర్కొన్నారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఎంత ముఖ్యమో సెల్ఫ్ డిసిప్లిన్ అంతే ముఖ్యమనారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధన వైపు దృష్టి పెట్టి ఆ దిశగా రాణించాలన్నారు, విద్యార్థులు ఉద్యోగం చేయడంతో పాటు ఉద్యోగాలను సృష్టించే స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పేరుకే అంగన్వాడీలకు సెలవులు

కడప అర్బన్ : వేసవికాలంలో అంగన్వాడీ టీచర్లకు 15 రోజులు, ఆయాలకు 15 రోజులు సెలవులు ఇచ్చారని, కడప నగరంలో పేరుకే సెలవులు ఇచ్చారని బరువులు, తూకాలు, రికార్డులు ఎఫ్ఆర్ఎస్, సమావేశాల పేరుతో అధికారులు పని చేయించుకుంటున్నారని అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.మనోహర్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి పి. వెంకటసుబ్బయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సమావేశాలు పెట్టి వర్కర్లతో పని చేయించుకుంటున్న పరిస్థితి కడప అర్బన్ ప్రాజెక్టులో ఉందని పేర్కొన్నారు. సమావేశం, ఎఫ్ఆర్ఎస్, ఇతర కారణాలు చెప్పి సెలవుల ప్రారంభం నుంచి పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. జిల్లా అంతా ఒకరకంగా కడప అర్బన్‌లో ఒక రకంగా ఉందని పేర్కొన్నారు. ఐసిడిఎస్‌లో జిల్లా అంతా ఒకే రకంగా ఉండాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. జిల్లా అధికారులను ధిక్కరించి, కడప అర్బన్ సిడిపిఒ కొంత మంది సూపర్‌వైజర్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సెలవులు అయినా పనిచేయాల్సిందేనని అధికారులు హుకుం జారీ చేస్తున్నారని తెలిపారు. ఇది సరైంది కాదని పేర్కొన్నారు. అంగన్వాడీలకు పూర్తి స్థాయిలో సెలవులు మంజూరు చేసే జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలు తప్ప, మిగతా పనులు చేసే అంగన్వాడీలకు అదనంగా సెలవులు ఇవ్వాలని పేర్కొన్నారు. అదనంగా పనిచేయించుకుంటున్న అర్బన్ ఐసిడిఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

సికె దిన్నెలో 'పుత్తా' భారీ ర్యాలీ

చింతకొమ్మదిన్నె : కమలాపురం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి పుత్తాచైతన్యరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండలంలోని ఊటుకూరు వైఎస్ఆర్ సర్కిల్ నుంచి చింతకొమ్మదిన్నె బస్టాండ్ వరకు మోటర్‌సైకిల్, కార్లతో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఇది నీతికి, అవినీతికి జరుగుతున్న కురుక్షేత్ర సంగ్రామమని, యువకుడు విద్యావంతుడైన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఆయన కోరారు. అభ్యర్థిపుత్తా చైతన్య రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే అవినీతి, అరాచకాలకు, దందాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని తీవ్రంగా విమర్శించారు. గత ఎన్నికల్లో తాము ఓడిపోయిన, ప్రజలకు అండగా ఉన్నామని, ఎంత కష్టమొచ్చినా న్యాయం వైపే నిలబడ్డామని చెప్పారు. ఈనెల 13న నిర్వహించే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాజారావు, పీరు ప్రసాద్, నాగేందర్ రెడ్డి, కంది మహేష్, భాస్కర్ రెడ్డి, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భర్త దాడిలో గాయపడిన శిరీష

భార్యపై కత్తితో భర్త దాడి

ప్రజాశక్తి-మదనపల్లి

భార్యపై కత్తితో దాడి చేసి గాయపరచిన సంఘటన బుధవారం మదనపల్లె బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె తండాలో జరిగింది. స్థానికులు, ఆస్పత్రి ఔట్ పోస్ట్ పోలీసుల కథనం మేరకు .. నెల్లూరు జిల్లా, ఆత్మకూరుకు చెందిన పి.మధు, భార్య శిరీషతో బ్రతుకు దెరవుకోసం ఏడేళ్ల క్రితం వచ్చి స్థానిక నక్కలదిన్నె తండాలో స్థిరపడ్డారని తెలిపారు. చిప్పిలికి చెందిన మేస్త్రి నాగరాజ వద్ద భవన నిర్మాణం పనులకు మధు వెళ్ళేవాడని తెలిపారు. మేస్త్రి నాగరాజు కొడుకు రఘు భవన కార్మికుడు మధు భార్య శిరీషతో వివాహేతర సంబంధం ఏర్పరచుకున్నాడని చెప్పారు. రఘు, శిరీష ఇద్దరూ గడియపెట్టుకుని ఇంట్లో ఉండడంతో స్థానిక మహిళలు గుర్తించి శిరీష భర్తకు సమాచారం ఇచ్చారని తెలిపారు. భవాన నిర్మాణం పనుల నుంచి ఇంటికి చేరుకున్న శిరీష భర్త మధు తన భార్య వేరొక వ్యక్తితో ఉండటాన్ని చూసి ఆగ్రహించి ఇంట్లో ఉన్న చూరకత్తితో భార్య పై దాడి చేశాడని చెప్పారు. ఈ దాడిలో ఆమెకు తొడలో గాయమైందని తెలిపారు. 108 సిబ్బంది గాయపడ్డ మహిళను జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారంమండల పరిధిలోని అనంతంపల్లి పంచాయతీలో మండల జెసిఎస్ కన్వీనర్ నాగిరెడ్డి హరినాథరెడ్డి ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, కొల్లం యశ్పాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడప తిరిగి మేనిఫెస్టో పై ఓటర్లకు అవగాహన కల్పించారు. పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిం చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. జానకిపురం చాపల దళితవాడ అనంతంపల్లి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. పింఛన్‌దారులకు ఉదయం నిద్ర లేవగానే పింఛన్ అందాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి సిఎం కావాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం మరోకసారి వైసిపిని గెలిపించాలని కోరారు. కార క్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, మూరి శంకర్‌రెడ్డి, రెడ్డయ్యరెడ్డి, రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రమణారెడ్డి, జాగు వారి పల్లి ఉపసర్పంచ్ రాజమౌలాల్ రెడ్డి, మడగలం శ్రీనివాసులు, ముక్రం, మూగ వెంకటరెడ్డి, కొండేటి భాస్కర్, మనీ, యానాదయ్య, నరసింహ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో వైసిపి నాయకులు

జానపద కళాకారులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన జానపద కళాకారులు

మదనపల్లి : జానపద కళాకారులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మదనపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన జానపద కళాకారులందరు కాంగ్రెస్ కు ఓటు వేసి పవన్ కుమార్ రెడ్డిని గెలిపించుకుంటామని మాట ఇచ్చారు. అనంతరం మల్లెల పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కళాకారులను ఎప్పుడు సన్మానిస్తూ వారికీ తగిన గుర్తింపు ఇస్తున్నామని చెప్పారు. వారికి ఏమి సమస్యలున్న అవి అన్ని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు.

వైసిపిలో 40 కుటుంబాలు చేరిక

వీరబల్లి : మండలంలోని మట్లి గ్రామంలో 40 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలోకి చేరాయి. బుధవారం ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి, రాజంపేట వైసిపి నాయకులు గాలివీటి విజయసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ ముఖ్య నాయకులు వైసిపిలో చేరారు. మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు చదివే కాంతమ్మ, రాజంపేట బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఎం టి నాగార్జున, చదివే చలమయ్య, ఏంటి వెంకటరమణ, చౌడమ్మ, రాజేంద్రప్రసాద్, తులసమ్మ, ఎన్‌టి.రామకృష్ణ, గుండ్లపల్లి శ్రీనివాసులు, దేరింగుల జయచంద్ర, కోటకొండ లక్ష్మయ్య, ధైర్ంగుల చలపతి, పసుపు నేటి వెంకటేష్, రాజీ బత్తల రాజా, భక్తుల వీరనాథ, బత్తల హరినాథ, చంద్రయ్య, మాడిరాజాలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎం.పి.నాగార్జున మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న యుద్ధానికి అండగా నిలబడాలని ఉద్దేశంతో ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ రామాంజుల్ రెడ్డి, జిల్లా బిసిసెల్ అధ్యక్షులు మాడం నాగభూషణం. సాధు కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి మరొమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోటకొండ, ఎగువ సుగాలి తండా పంచాయితీలలో తులసమ్మ, అరుణమ్మ, ఎంఎటిసి సభ్యురాలు కవితల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్తూ జరిగిన అభివృద్ధి ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాల తో చేకూరిన లబ్ధి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డినిముఖ్యమంత్రి చేసుకుంటేనే ఈ సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అన్నారు. పేదరిక నిర్మూలనకు జగనన్న ఆహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా ద్వారకనాథ్‌రెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యరిగా మిథున్ రెడ్డికి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, ఎంపిపి అనసూయమ్మ, కె.జ్యోతి, సింగల్ విండో చైర్మన్ భార్గవ రెడ్డి, మల్లయ్య కొండ చైర్మన్ మల్‌రెడ్డి, నాయకులు రఘుస్వామి, భాస్కర్, మల్లికార్జున, చంద్రశేఖర్, శంకర్‌నాయక్, రవిశంకర్ రెడ్డి, సారంగ నాయక్ పాల్గొన్నారు.

త్వరలోనే రాష్టానికి మంచిరోజులు :'మండిపల్లి'

ప్రజాశక్తి-గాలివీడు

త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని కూటమి ప్రజాపాలనలో దేశం, రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తాయని రాయచోటి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ద్వారకా నాదరెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజల సంపూర్ణ విశ్వాసం ఏర్పడుతుందన్నారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామ, తాగు, సాగు నీటి సమస్యల పరి ష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. డ్వాక్రా మహిళలకు పది లక్షల వడ్డీ లేని రుణాలు బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు 50 ఏళ్లకే పింఛన్, బడికి వెళ్లే విద్యార్థిని ఏడాదికి 15వేల రూపాయలు, ప్రతీ రైతుకు రూ.20వేలు, మహిళలకు ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తామని పేర్కొన్నారు. వృద్ధులకు ఇంటి వద్దకే రూ.4వేలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ చెంచు వేణుగోపాల్‌రెడ్డి, గోరాన్‌చెరువు మాజీ సర్పంచ్ శ్రీనివాసులురాజు, గాలివీడు మాజీ సర్పంచ్ మహమ్మద్ రియాజ్, మార్కెట్ మాజీ చైర్మన్ కేడెం లక్ష్మయ్య పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలోని బిలాల్ మసీద్, వాయల్పంక,ఖాజాఖాన్ స్ట్రీట్-1,ఖాజాఖాన్ స్ట్రీట్-2,తేరు వీధి, శెట్టిపల్లి రోడ్డు పిటిఎమ్ రోడ్డు తదితర ప్రాంతాలలో మాజీ ఉపసర్పంచ్ మాలిక్, పార్టీ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పాగొండ ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన నాయకుడు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అని తెలిపారు. ప్రతి మారుమూల ప్రాంతానికి సైతం రోడ్డు,మౌలిక సదుపాయాలు కల్పించారని కొనియాడారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చొరవతో నియోజకవర్గానికి తగినన్ని నిధులు మంజూరు చేయించారని అన్నారు.ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అనే సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. కార్యక్రమంలో నాకి ఉప సర్పంచ్ మాలిక్, వైసిపి టౌన్ కన్వీనర్ సిఆర్ చిన్నికృష్ణ, సచివాలయ కన్వీనర్‌లు ఎస్ఎస్ ఫయాజ్, జివి రామకృష్ణ, కంచి కల్యాణ్ కుమార్ రెడ్డి, నక్క సంతోష్, జె.ఎన్.పి శ్రీనివాసులు, శెట్టిపల్లి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - రామసముద్రం

మండలంలోని మాలేనత్తం, కుదురుచీమనపల్లి పంచాయతీలో మాజీ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి గెలుపుకోసం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కంచుకోటకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ముందుండి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మదనపల్లి టిడిపి ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి షాజహాన్‌బాషా, రాజంపేట ఉమ్మడి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్తించారు. కార్యక్రమంలో మదనపల్లి మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదేళ్ళ విద్యాసాగర్ , టిడిపి మాజీ సమన్వయకర్త బొమ్మనచెరువు శ్రీరాములు , ప్రశాంత్ రెడ్డి, రూపేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శ మురళి, మల్లికార్జున, మండల యువనాయకులు శ్రీను గౌడ్ , గొల్లపల్లి లోకేష్ మైనారిటీ నాయకులు అల్తాఫ్ భాషా, అశోక్ రమేష్, జావీద్. రమేష్ గౌడ్ జనసేన నాయకులు విశ్వ, మైనారిటీ నాయకులు ఇలియాస్ భాష, కోవా కృష్ణమూర్తి మాజీ సర్పంచ్, గొల్లపల్లి యువ నాయకులు సలీం పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

NAME CHANGE

I, Pathan LEAYAKATH ALI KHAN, S/o. Pathan Adam Khan Residing at Sarojini Devi Street, Piler will be Changed name as PATHAN LIYAKATH ALLIKHAN S/o. Pathan Adam khan. I Will be Called as above in the future.

మహారాజశ్రీ మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కడప

O.S.No. 825/2019

టి.ఉదయభాస్కర్, S/o టి.వెంకటసుబ్బయ్య, 42/347-29, సింహపురి కాలనీ, Near Spencers Out Gate, కడప. ...వాది

Vs

దనిరెడ్డి కుమార్‌రెడ్డి, S/o చెంగారెడ్డి, బయనపల్లె గ్రామం, చెన్నూరు మండలం, కడప జిల్లా. ...ప్రతివాది

2వ ప్రతివాదికి నోటీసు

పై నెంబరు గల సూట్‌కోర్టులో వేయబడింది. దీని విచారణ 17.5.2024న వున్నది. అందువలన నీవు గాని నీ తరపున వకీలు గాని హాజరయి కేసు జరుపుకోవలెను. లేనిచో మీ కేసు తీర్మాణించబడును.

బెల్లం హరినాథరెడ్డి, B.A., L.L.B.,
వాది తరపు న్యాయవాది,
కడప.
సెల్: 9381831003

FORMAT C-1

Declaration about Criminal Cases

Name and Address of candidate : **Y. MAHESH REDDY,S/o Y. RAMAKRISHNA REDDY, 34 Years, resident of Door No. 14-19-1, Pyarampalli (V), Jarravaripalli (P), Vayalpad (M), Annamayya District, A.P**

Name of the political party : **INDEPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of the Election : **LEGISLATIVE ASSEMBLY ANDHRAPRADESH – 2024**

Name of the Constituency : **163–PILERU ASSEMBLY CONSTITUENCY**

I, Y. MAHESH REDDY, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antcendents :

Pending Criminal cases

Sl.No.	Name of Court	Case No. and date	Status of case(s)	brief description of offence(s)
1	In the Court of the Assistant Sessions Judge Court, Piler	SC/53/ 2017	307, 326, 324	**For Arguments**

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
1	**NIL**	**NIL**	**NIL**

Y. MAHESH REDDY

మాట్లాడుతున్న వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- వైఎస్ఆర్ జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు

ప్రజాశక్తి - కడప

జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఎన్నికల సన్నద్ధత, ప్రవర్తనా నియమావళిపై జిల్లా ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇప్పటికే నామినేషన్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్, ఎన్నికల అధికారులకు, సిబ్బందికి రెండవ దశ శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని చెప్పారు. ఈనెల 10న నిర్వహించబోయే పొలిటికల్ ప్రతినిధుల సమావేశానికి ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ హాజరవుతున్నారని, ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చని తెలిపారు. శనివారం సమావేశం ఉంటుందన్నారు. జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో పాటు ఎసిసిసి, స్పాట్‌లెండ్ గ్రిడ్ సేవలు వినియోగిస్తామని తెలిపారు. గుర్తించిన క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఫోర్స్ భద్రతతో పాటు వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల డిపోల్లో ఉన్న ఇవిఎం మిషన్లను కలెక్టరేట్‌లోని ఇవిఎం గోడౌన్‌కు చేర్చి, తిరిగి ర్యాండమైజేషన్ ద్వారా కండిషన్‌లో ఉన్న ఇవిఎంలను ఆయా కేంద్రాలకు పంపుతామని చెప్పారు. జిల్లాలోని ఒక్కో నియోజకవర్గానికి సరిపడా 20 ఇవిఎం మిషన్లతోపాటు అదనంగా రెండింటిని సిద్ధంగా ఉంచామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లోని పోస్టల్ బ్యాలెట్ బాక్సులను ఆయా ట్రెజరీల్లో భద్రపరిచామని తెలిపారు. ఇతర జిల్లాల్లో పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కూడా ఈ నెల 10 లోపు తీసుకువచ్చి ప్రత్యేక వీడియో, ఫొటోగ్రఫీ నిఘాలో పొలిటికల్ పార్టీ ప్రతినిధుల సమక్షంలో 11న జిల్లా స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చుతామన్నారు. కమిషనింగ్ ప్రక్రియ తర్వాత సింబల్ లోడింగ్ మిషన్లను డిఆర్ఓ ఆధ్వర్యంలో భద్రపరుస్తామని తెలిపారు. 13న పోలింగ్ తర్వాత 14న ఇవిఎం బ్యాలెట్ బాక్సులను జిల్లా స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చడం చేర్చుతామని పేర్కొన్నారు. ఓటింగ్ రోజుకు 48 గంటల ముందు (శనివారం సాయంత్రం 5 గంటలు) నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభం అవుతుందన్నారు. 144 సెక్షన్ అమలు, బరిలో ఉన్న అభ్యర్థులపై ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలు కఠినతరం చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సచివాలయ వాలంటీర్ల సేవలను ఎక్కడ వినియోగించడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు బిఎల్‌ఒల ద్వారా ఓటరు స్లిప్పులను, ఓటరు గైడ్స్ పత్రాలను కూడా పంపిణీ చేశామని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగనున్న రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసిపిదే అధికారం

- ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి : రాష్ట్రంలో వైసిపి రెండో మారు అధికారంలోకి వస్తుందని రాజంపేట వైసిపి ఎంపీ అభ్యర్థి పివి మిథున్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రాయచోటి రూరల్ మండలం యండపల్లె గ్రామం బోయపల్లెలోని స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి నివాసంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా, అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ఐదేళ్ల పాటు పాలన అందించిన జగన్ సంక్షేమ పాలనకు ఎక్కడ చూసినా జనం జేజేలు పలుకుతున్నారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల హృదయాలలో సిఎం.జగన్ ఉన్నారని పేర్కొన్నారు. బిసి లంటే బ్యాక్ బోన్ కాస్ట్ అని, వెనుకబడిన వర్గాలు కాదని, బిసిలంటే వెన్నెముక అని సిఎం జగన్ నిరూపించారని చెప్పారు. ఎన్నికల హామీల అమలులో సిఎం జగన్ దేశంలోనే ఆదర్శంగా నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు బసిరెడ్డి సిద్ధారెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, సింగల్ విండో అధ్యక్షుడు బసిరెడ్డి సుబ్బారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అమరనాథ రెడ్డి, దివాన్, కౌన్సిలర్లు కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, చంద్రశేఖర్, మాధవరం రమేష్‌రెడ్డి, సైకం రమేష్‌రెడ్డి, యర్ర బయన్న, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలను సన్మానిస్తున్న గ్రామస్తులు

హ్యాట్రిక్ రేసులో ఆరుగురు..ఐదోసారి ఇద్దరు

రికార్డు నెలకొల్పాలని ఆశగా పులివెందుల, కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పీలేరు అభ్యర్థులు - ఐదోసారి చట్టసభకు వెళ్లేందుకు రైల్వేకోడూరు, రాయచోటి అభ్యర్థుల తహతహ

ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమంటే ఆషామాషి పనికాదు. ప్రజల మనసెరిగి, వారికి సేవచేయడంలో సఫలీకృతమైతే తప్ప వరుస గెలుపులు సాధించలేరు. అలాంటి కోవలో గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు ముందుంజలో ఉన్నారు. వీరు వరుసుగా నాలుగు సార్లు ఎన్నికల్లో గెలిపి హ్యాట్రిక్ వీరులుగా నిలిచారు. ఇప్పుడు ఐదో సారి చట్టసభల్లోకి వెళ్లేందుకు తహతహలాడడుతున్నారు. తాజా ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలను సొంతం చేసుకునేందుకు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎస్.బి.అంజాద్‌బాషా, రవీంద్రనాథ్‌రెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి ఆశగా ఎదురు చూస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సందడి అంతా ఇంతా కాదు.. టిక్కెట్ తెచ్చుకునేది మొదలు విజయం సొంతం చేసుకునే అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు.

-ప్రజాశక్తి - కడప డెస్క్/యంత్రాంగం

జగన్ గెలుపు నల్లేరుపై నడకే

ఎప్పుడు మాదిరిగానే అందరి కళ్లూ వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులపైనే ఉండడంతో ఇక్కడ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఇక్కడి నుంచి మూడో మారు అసెంబ్లీ బరిలోకి దిగనున్న జగన్ తన గెలుపునకు డోకాలేదనే ధీమాతో ఉన్నారు. ముఖ్యమంత్రి పీఠాన్ని రెండో సారి అధిష్టించాలనే పట్టుదలతో మూడో సారి బరిలోకి దిగనున్న పులివెందుల నియోజకవర్గం వైఎస్ కుటుంబానికి కోటవంటిదని చెప్పవచ్చు. 2014లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేసిన జగన్‌మోహర్‌రెడ్డి 75,243 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి సతీష్‌కుమార్‌రెడ్డిపై విజయం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ అతనిపైనే 90110 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. తాజా ఎన్నికల్లో జగన్‌తో టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పోటీపడుతున్నారు. ఈ సారి ఎలాగైనా లక్షపై చిలుకు మెజార్టీ సాధించాలనే పట్టుదలతో జగన్ ఉన్నారు. ప్రస్తుతం జగన్ తమ పార్టీ అభ్యర్థుల కోసం ఇతర జిల్లాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్.భారతి, ఇతర కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పాత, కొత్త ప్రత్యర్థుల మధ్య మళ్లీ పోరు సాగుతున్నా తుది విజేత ఎవరన్నది చాలా మంది ముందే గ్రహించినా తెలుగుదేశం అభ్యర్థి తానే విజేతనవుతాననే ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. ఏదిఏమైనా పులివెందుల్లో వైఎస్ జగన్ విజయం నల్లేరుపై నడకే అన్న చందంగా ఉంటుందనేది జగమెరిగిన సత్యం.

ఐదోసారి బరిలో 'కొరముట్ల'



2009 ఎన్నికల్లో కొరముట్ల శ్రీనివాసులు కాంగ్రెస్ తరపున ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందారు. 2011లో కాంగ్రెస్ పార్టీకి, పదవికి రాజీనామా చేసిన కొరముట్ల శ్రీనివాసులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైసిపిలో చేరిపోయారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికలలో వైసిపి అభ్యర్థిగా బరిలో నిలిచిన కొరముట్ల శ్రీనివాసులు మరోసారి గెలుపొంది తన సత్తా చాటారు. 2014లో జరిగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించాడు. ఇక్కడ ప్రజలు పార్టీల కన్నా అభ్యర్థుల గుణగణాలను పరిగణలోకి తీసుకొని ఓటర్లు తీర్పు ఇవ్వడం జరుగుతోంది. 1983లో ఎన్టీఆర్ అభిమానంతో తెలుగుదేశం పార్టీని ఆదరిస్తూ వస్తున్న ప్రజలు 2004 నుంచి కాంగ్రెస్, వైసిపి పార్టీలను ఆదరిస్తూ వస్తున్నారు. 2019లోనూ విజయం సాధించారు. 2024లోనూ ఐదో సారి పోటీలో ఉన్నారు. కూటమిలో భాగంగా రైల్వేకోడూరు అసెంబ్లీ సీటు జనసేనకు కేటాయించడంతో ముక్కా రూపానందరెడ్డి అనుచరుడుగా ఉన్న ముక్కవారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్‌కు జనసేన కండువా కప్పి జనసేన టికెట్ ఇప్పించి ఎన్నికల బరిలోకి దింపారు. కూటమి అభ్యర్థిని గెలిపించుకొని తిరిగి పూర్వ వైభవం సాధించాలని కూటమి ముమ్మరంగా కసరత్తు చేస్తోంది.

చివరి అవకాశమంటూన్న 'రఘురాముడు'



మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు హ్యాట్రిక్ సాధించిన నాయకుడు ఎవరూ మైదుకూరు అసెంబ్లీలో లేరు. 2014, 2019లో రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించి ప్రస్తుతం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి వైసిపి తరపున పోటీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో ఆయన విజయం సాధిస్తే గతంలో లేని హ్యాట్రిక్ రికార్డును ఆయన సొంతం చేసుకుంటారు.69 ఏళ్ల మైదుకూరు చరిత్రను తెలుగుదేశం పార్టీ నుంచి మూడో సారి పోటీ చేస్తున్న పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ విజయం సాధించాలని తహతహలాడుతున్నారు. చివరి అవకాశమంటూ రఘురామిరెడ్డి తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రఘురాముడి హ్యాట్రిక్‌ను పుట్టా ఏమేరకు అడ్డుకుంటారో వేచిచూడాల్సిందే.

అంజాద్..సెంటిమెంట్ ఫలించేనా?

ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి.అంజాద్‌బాషా మూడో సారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. కడప ఎమ్మెల్యేగా ఇప్పటి వరకు ఎవరు హ్యాట్రిక్ విజయం సాధించలేదు. 72 ఏళ్ల రాజకీయ చరిత్రలో మూడో సారి విజయం సాధించిన వారు ఒక్కరూ లేరు. ఈ సెంట్ మెంట్‌ను వైసిపి ఎమ్మెల్యేగా 2014లో ఎస్.బి. అంజాద్‌బాషా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన దుర్గాప్రసాద్‌పై 45,205 ఓట్ల మెజారిటీతో మొదటిసారిగా విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో కూడా వైసిపి అభ్యర్థిగా ఎస్.బి.అంజాద్ బాషా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమీర్ బాబుపై 54794 ఓట్ల మెజార్టీతో రెండవసారి కూడా ఘన విజయం సాధించారు. రెండవసారి గెలిచిన అంజాద్‌బాషాకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా చోటు లభించింది. ఐదేళ్ల పాలలో ఆయన మంత్రిగాను కొనసాగారు. 2024 ఎన్నికల్లో కూడా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అంజాద్‌బాషాకు కడప ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. మూడవ సారీ కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయనకు తెలుగుదేశం పార్టీ నుంచి రెడెప్పగారి మాధవి, కాంగ్రెస్ నుంచి అఫ్జల్‌ఖాన్ గట్టి పోటీ ఇవ్వబోతున్నారు. ఇటీవల చోటు చేసుకున్న అనే పరిణామాల నేపథ్యంలో అంజాద్‌బాషాపై తీవ్రమైన వ్యతిరేకత నెలకొంది. ప్రస్తుత ఎన్నికల్లో గెలుపొంది హ్యాట్రిక్ సాధిస్తారా లేదా అనేది చర్చనీయాంశంగా మారింది. గెలుపుపై టిడిపి, కాంగ్రెస్, వైసిపి అభ్యర్థులు ధీమాగా ఉన్నారు. 2009లో కడప మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కార్పొరేటర్‌గా తన రాజకీయ జీవితాన్ని అంజాద్‌బాషా ప్రారంభించారు. హాట్రిక్ సాధిస్తారా లేదా వేచిచూడాల్సిందే.

గురువుపై శిష్యుడు రాణించేనా?



ప్రొద్దుటూరు నుంచి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం తహతహలాడుతున్నారు. 2014లో ఆయన తొలిసారిగా గురువుగా భావించే మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిపై 12945 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వరదకు మరో శిష్యుడైన మల్లెల లింగారెడ్డిపై రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి 43148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో మళ్లీ గురువులాంటి వ్యక్తి నంద్యాల వరద రాజులరెడ్డిపై పోటీకి రాచమల్లు సిద్ధమయ్యారు. గురువుపై రెండోసారి, హ్యాట్రిక్ విజయం కోసం పోటీ రసవత్తరంగా మారింది. 80 సంవత్సరాలు పైబడిన వరద ఎలాగైనా శిష్యుడిపై పైచేయి సాధించాలని టిడిపి తరపున పోటీ చేస్తున్నారు. ఫలితం గురువుదా? లేక శిష్యుడిదా? వేచిచూడాల్సిందే.

ఐదోసారి శ్రీకాంత్‌రెడ్డి గట్టేక్కేనా?

లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి తనయుడు శ్రీకాంత్‌రెడ్డి వైసిపి అధినేత జగన్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగేవారు. అందుకే 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీకాంత్‌రెడ్డి జగన్ సూచనలతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2012 ఉప ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014, 2019లో వైసిపి ఎమ్మెల్యేగానే సమీప ప్రత్యర్థి రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డిపై గెలిచారు. జగన్‌కు ఎంతో నమ్మకస్తుడుగా ఉన్న శ్రీకాంత్‌రెడ్డి ఐదవ సారి వైసిపి అభ్యర్థిగా ఆయన ఇప్పటికే నియోజకవర్గంలో పర్యటిస్తూ గెలుపునకు సహకరించాలని నేతలను కోరుతున్నారు. ఈ నియోజకవర్గంలో వైఎస్ కుటుంబానికి కొంత ఆదరణ ఉండడం జగన్‌పై ఉన్న అభిమానం ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. విజయం సాధిస్తాననే ధీమాతో శ్రీకాంత్‌రెడ్డి గట్టి నమ్మకంతో ఉన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నుంచి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బరిలో నిలిచారు. ఆయన ఎలాగైనా శ్రీకాంత్‌రెడ్డి విజయానికి అడ్డుకట్ట వేయాలనే తలంపుతో ముందుకు దూసుకుపోతున్నారు. ఏదేమైనా రాయచోటిలో పోటీ హోరాహోరీగా సాగుతోంది.

రవీంద్రనాథ్‌రెడ్డికి గట్టి పోటీ



కమలాపురం నియోజకవర్గానిది ప్రత్యేకమైన స్థానం. ఇటు కడప అటు పులివెందుల నియోజకవర్గాల ప్రభావం ఎక్కువగా ఉండటమే కాకుండా కమలాపురం నియోజకవర్గం గెలుపోటములపై వైఎస్ కుటుంబం ముద్ర ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం సిఎం జగన్మోహన్‌రెడ్డి మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గతంలో కమలాపురం టిడిపికి కంచుకోటగా ఉండేది. 2014 నుంచి వైసిపి పరమైంది. ఆ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పుత్తా నరసింహారెడ్డిపై రవీంద్రనాథ్‌రెడ్డి 5345 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 2019లోనూ పుత్తాపై 27333 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి తరుపున తొలిసారిగా పుత్తా చైతన్య రెడ్డి బరిలో నిలుస్తున్నారు. యువకుడు కావడం, చైతన్య తండ్రి పుత్తా నరసింహారెడ్డి నాలుగు పర్యాయాయాలు తెలుగుదేశం పార్టీ నుంచి బరిలో దిగి ఓటమి చవిచూడటంతో సానుభూతి ఏర్పడింది. రవీంద్రనాథ్‌రెడ్డి అభివృద్ధి శూన్యం. కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ అనే అంశం తప్ప చేసిందేమీ లేదనే ప్రచారంతో టిడిపి ముందుకు దూసుకుపోతోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును ప్రచారస్త్రాలుగా సందిస్తోంది. పదేళ్లలో కమలాపురాన్ని ఎంతో అభివృద్ధి చేశాననే ప్రచారంతో ప్రస్తుత ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం కోసం తహతహలాడుతున్నారు. ఏదేమైనా రవీంద్రుడి విజయం అంతతేలికాదనిపిస్తోంది.

'చింతల' నెగ్గుకొచ్చేనా ?



పీలేరు అసెంబ్లీ నుంచి వైసిపి తరపున ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న చింతల రామచంద్రారెడ్డి పోటీ చేస్తున్నారు. పూర్వపు వాల్మీకిపురం నుంచి రెండు కుటుంబాలు చింతల, నల్లారి మధ్యే పోటీ ఉండేది. ఈ రెండు రాజకీయ కుటుంబం నుంచే మళ్లీ పోటీ ఏర్పడింది. 2014లో పీలేరు నుంచి తొలిసారి పోటీ చేసిన చింతల రామచంద్రారెడ్డి జైసమైక్యాంధ్ర నుంచి పోటీ చేసిన నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిపై 15306 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 2019లోనూ కిషోర్‌కుమార్‌రెడ్డిపైనే చింతల రామచంద్రారెడ్డి 7874 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. ఈ సారి మాత్రం ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చింతల రామచంద్రారెడ్డిని ఎలాగైనా ఓడించాలని కూటమి తరపున రాజంపేట పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు నుంచి తెలుగుదేశం పార్టీ తరపున అసెంబ్లీకి పోటీ చేస్తున్న నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలతో చింతల ఈ సారి హ్యాట్రిక్ కొడతారో లేదో వేచిచూడాల్సిందే.

టిడిపి గెలుపు అభివృద్ధికి మలుపు : మాధవి

ప్రజాశక్తి కడప అర్బన్

మాట్లాడుతున్న టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి

టిడిపి గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు అని, ఈనెల 13న జరిగే ఎన్నికల్లో టిడిపికి ప్రజలు పట్టం కట్టాలని కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి ఎన్నికల ప్రచారంలో అభ్యర్థించారు. బుధవారం 26, 27, 28, 34, 35, 32, 33 డివిజన్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని తెలియ పరిచారు. ఈ సందర్భంగా మాసాపేట సర్కిల్ కార్నర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీని అని, సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇంటి వద్దకే పరుగులు తీస్తూ వస్తాయని, అవినీతి రహిత పాలన అందిస్తాం అన్న జగన్, ఐదేళ్లు నీతి రహిత పాలన ద్వారా అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శిం చారు. ఇసుక అమాంతంగా పెంచి, భవన నిర్మాణ కార్మికులను వైసిపి ప్రభుత్వం వీధిన పడేసిందని గతాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక పాలసీ వస్తుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా సంక్షేమానికి చంద్రబాబు ఎంతో కృషిచేసి అన్ని రంగాల్లో రాణించారని అన్నారు. డ్వాక్రా గ్రూపులు తీసుకువచ్చింది టిడిపినే అన్నది మహిళలు గుర్తు ఎరగాలన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఆ పార్టీ నేతలు అభివృద్ధి, సంక్షేమం, విద్యా, వైద్యం ఏమీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేయకపోతే అందరి ఆస్తులు వైసిపి నేతలు కబ్జాలు చేస్తారని ఆమె హెచ్చరిం చారు. కడప నియోజకవర్గంలో ప్రజల కష్టాలు తెలుసుకొని కడపలో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రోడ్లు, మురుగు కాలువలు ఏర్పాటు చేసి, పాత బస్టాండ్ వద్ద బుగ్గ వంక పై బ్రిడ్జిని నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆమె గుర్తు చేశారు. ఒక్కసారి అవకాశం ఇస్తే నగరాన్ని మోడల్ సిటీగా మార్చి, పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలి

ప్రజాశక్తి - కడప

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో కడప నగరంలోని 50 డివిజన్‌లో పార్టీ ఇన్‌ఛార్జిలతో ముఖ్యమైన సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ అన్ని డివిజన్‌లలో బూత్ కమిటీ సభ్యులను తప్పకుండా నియమించాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా షర్మిలను, కడప ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్‌ను గెలిపించాలన్నారు. ఎప్పటినుంచో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉందన్నారు. ఆ పూర్వవైభావాన్ని ఈ ఎన్నికల్లో తిరిగి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తలను కలుపుకుని పోయి పార్టీ విజయం కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో నరసింహులు, కిషోర్, అలీఖాన్, లూయిస్, అమీర్, కుళాయిప్ప, సుజాతరెడ్డి, ఎంపీ సురేష్, లావణ్య, హరి, సల్లావుద్దీన్, నజీర్ ఖాన్, జాకీర్, ఖాదర్‌ఖాన్, రహమాతుళ్ళ ఖాన్, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి- కడప సిటీ : టిడిపి నాయకులు పట్టు పోగుల శ్రీనివాసులు వైసిపికిలోకి వెళ్లారు. డిప్యూటీ సిఎం తన క్యాంపు కార్యాలయంలో అంజాద్‌బాషా వైసిపి కండువా కప్పి ఆహ్వానించారు. కడప నగరం 49వ డివిజన్ విజయ దుర్గ కాలనీలో వైసిపిఐ సీనియర్ నాయకులు నాయకులు గోవింద్‌నాగరాజు 49 డివిజన్ ఇన్‌ఛార్జి చార్జి మధువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాసులు తన అనుచరులతో కలిసి చేరారు. కార్యక్రమంలో కడప జిల్లా వైసిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి పట్టు పోగుల సుబ్బారావు పాల్గొన్నారు.

కూటమి వైపు ప్రజల చూపు : 'ముక్కా'

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజల చూపు కూటమివైపే ఉందని టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, మండలాల్లోని పలు గ్రామాలలో వారు సుడిగాలి పర్యటన నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏ గ్రామానికి వెళ్లిన ముక్కా కుటుంబానికి, కూటమి నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు విధ్వంసాలు, దాడులు, ఇసుక దోపిడీ, మద్యం, గంజాయి మాఫియా, ప్రభుత్వ భూఆక్రమణలు, దోచుకో దాచుకో అన్న చందంగా రాక్షస పాలన సాగిందని ప్రజలు ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని రాబోయే ఎన్నికలలో కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌కు ఓటు వేసి గెలిపించినట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తాను లాభాపేక్షతో రాజకీయాలలోకి రాలేదని కేవలం కోడూరు నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నదే తన సంకల్పమని అన్నారు. రాఘవరాజుపురం గ్రామంలో ముక్కా వరలక్ష్మి, ఆమె పెద్ద కోడలు కూటమి కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, అజయ్‌బాబు, చిగురుపాటి ధనంజయ నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ముక్కా రూపానందరెడ్డి

'వరద' సమక్షంలో టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రగుడి చంద్రబాబు బుధవారం ఉదయం సంజీవ్ నగర్‌లోని ఆయన నివాసం వద్ద ప్రొద్దుటూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గోపవరం పంచాయతీ నక్కలదిన్నె డేనియల్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరుగగా.. 7, 8వ మున్సిపల్ వార్డులకు చెందిన దాదాపు 150 కుటుంబాలు టిడిపి కండువా కప్పుకున్నారు. వీరికి నంద్యాల వరదరాజుల రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వరద నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్రియాశీలక టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు, ఇవి సుధాకర్ రెడ్డి, పగిడాల దస్తగిరి, లింగాపురం సుబ్బారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ పాల్గొన్నారు. టిడిపిలో చేరిన వారిలో రాములమ్మ, ఎర్రగుడి చంద్రశేఖర్, అంకన్న, సంజీవ రాయుడు, ఆఫ్రిన్, వెంకటసుబ్బయ్య, అంజనమ్మ, పెద్దక్క, బుజ్జమ్మతోపాటు పలువురున్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న ఎన్.వరదరాజులరెడ్డి

టిడిపిలోనే దళితులకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - మైదుకూరు

తెలుగుదేశం పార్టీ దళితులకు అధిక ప్రాధాన్యతనిస్తుందని మైదుకూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎస్సిసిఆర్ ఫంక్షన్ హాల్‌లో మైదుకూరు మండలం బద్రిపల్లి గ్రామానికి చెందిన జపన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత పందిటి డేవిడ్ తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా డేవిడ్‌తోపాటు 400 కుటుంబాలను పుట్టా పార్టీలోకి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం డేవిడ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో దళితులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీలో దళితులకు న్యాయం చేయాలని కోరారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు దళిత సామాజిక వర్గానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటవగానే మద్యం ధరలు తగ్గించి, నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానించిన పుట్టా సుధాకర్ యాదవ్

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వరదరాజులరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబీఉల్లా పేర్కొన్నారు. గతంలో ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగరనివ్వను అని ఎమ్మెల్యే రాచమల్లు చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ రాచమల్లుకు ఎందుకు ఓటు వెయ్యాలి.. ఎందుకు ఓటు వేయకూడదు అనే అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ కులానికి చెందిన నందం సుబ్బయ్య హత్యను ప్రస్తావిస్తూ, ఇప్పటికీ హత్యకు కారకులైనవారికి శిక్ష పడలేదన్నారు. బీసీలను భయపెట్టాలని చూస్తూ యాదవ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఆర్.రమేష్ యాదవ్‌ను పక్కన పెట్టారని, గతంలో అతన్ని కూడా బెదిరించిన కారణంగా ప్రస్తుతం రమేష్ యాదవ్ ప్రొద్దుటూరులో ఉనికి కోల్పోయారన్నారు. ప్రొటోకాల్ ప్రకారం రమేష్ యాదవ్‌ను ఏ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాణ్యం సావిత్రమ్మ, ఆమె భర్త సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధే తమ ధ్యేయమని ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఆదినారాయణ రెడ్డి, భూపేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిలంకూరు, రంగసాయపురం, కర్చుకుంటపల్లి, చిర్రాజు పల్లి, దండుపల్లి, వలసపల్లి, తుమ్మలపల్లి, పెదనపాడు, కోడూరు, సుంకేసుల, తిప్పలూరు, ఎర్రగుంట్ల నగర పంచాయితీలోని ప్రధాన రహదారుల వెంబడి బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు.

పెద్దముడియం : జమ్మలమడుగు ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి, టిడిపి కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చిన్నయ్య కోరారు. ఆ మేరకు బుధవారం ఆయన వద్దిరాల, చిన్నకొమ్మర్ల, దొమ్మర నంద్యాల, వేపరాల, తలమంచిపట్నం, పెద్ద పసుపల, నెమల్లదిన్నె, జమ్మలమడుగు ఎస్సీ కాలనీల్లో పర్యటించి కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డి.దస్తగిరి, సీనియర్ నాయకులు వెంకటసుబ్బయ్య, రాంపుల్లయ్య, కె.ప్రసాద్, రామాంజనేయులు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ముద్దనూరులో 27,184 మంది ఓటర్లు

38 పోలింగ్ బూత్‌లు - 8 సమస్యాత్మక గ్రామాలు

ముద్దనూరు : మండలంలోని 19 గ్రామ పంచా యతీలకు సంబంధించి 38 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి సువర్ణేశ్వరి తెలిపారు. మొత్తం 27,184 మంది ఓటర్లు తమ ఓటు హక్కు విని యోగించుకోనున్నారు. ఇందులో మహిళలు 13,997, పురుషులు 13,186, ఇతరులు ఒకరు ఉన్నారు. 2024 ఎన్నికల్లో 2,228 మంది ఓటర్లు పెరిగినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తామని అసిస్టెంట్ ఎన్నికల అధి కారి తెలిపారు. మండలంలో 8 సమస్యాత్మక గ్రామాల్లో 13 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని సిఐ దస్తగిరి తెలిపారు. వీటిలో కొర్రపాడు, చింతకుంట, యామవరం, రాజుల గురు వాయపల్లె, వేల్పుచెర్ల, ఉప్పలూరు, చిన్న కత్తెర పల్లె, ముద్దనూరు బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలు ఉన్నాయన్నారు. 150 మంది ప్రత్యేక బలగాలతో పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి వేంపల్లెలోని కందుల ఓబుల్‌రెడ్డి చారిటీస్ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐటిఐ ప్రిన్సిపల్ ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. 10వ తరగతి పాస్, ఫెయిల్ అయిన విద్యార్థులు వివిధ కోర్సులలో చేరడానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కందుల ఓబుల్ రెడ్డి ఐటిఐలో ఎలక్ట్రీషన్, ఫిట్టర్, సివిల్, డీజిల్ మెకానిక్, వెల్డర్, ప్లంబర్ కోర్సులు ఉన్నాయన్నారు. దరఖాస్తులను జూన్ 10లోపు పంపాలన్నారు. వివరాలకు కళాశాల ప్రిన్సి పల్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate	:	**Nallari Kishan Kumar Reddy, S/o. Late Amaranadha Reddy, H.NO.3-4, Nagiripalle, H/o.Pathegada, Kalikiri Mandal, Annamayya District.**
Name of political party	:	**Telugu Desam Party**
Name of Election	:	**Andhra Pradesh Legislative Assembly Elections(APLA)- 2024**
Name of Constituency	:	**163 - Pileru**

I, **Nallari Kishan Kumar Reddy, S/o.Late Amaranadha Redd**y (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.NO.	Name of court	Case No. and date	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Not applicable since charge sheet not filed	Crime NO.79/2023 Mudivedu P.S., Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 120-B, 147, 148, 153, 307, 115, 109, 323, 324, 506 r/w.149 IPC
2	Not applicable since charge sheet not filed	Crime NO.74/2023 Mudivedu P.S., Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 307, 341, 352, 336, 506 IPC and Section 25(1-B)a Arms Act.
3	Not applicable since charge sheet not filed	Crime NO.72/2023, Piler P.S., Annamayya District	Under Investigation and Charge sheet not yet filed	Under Section 188 of IPC and Section 9 (B) (1) b Explosive Act.
4	Not applicable since charge sheet not filed	Crime NO.71/2023 Piler P.S., Annamayya District	Under Investigation and Charge sheet not yet filed	Under Section 188, 171-H of IPC
5	Not applicable since charge sheet not filed	Crime NO.539/2021, Piler P.S. Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 143, 188, 341, 269, 270, r/w.149 of IPC, Sec. 3,4 of EDA Act.
6	Not applicable since charge sheet not filed	Crime NO.210/2020 Kalikiri P.S., Annamayya District.	Action was dropped by police	Under Section 151 of C.R.P.C.
7	Not applicable since charge sheet not filed	Crime NO.310/2020 Mudivedu P.S., Annamayya District.	Under Investigation and Charge sheet not yet filed	Under Section 151 C.R.P.C.

(B) Details about cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not applicable since there was no conviction or pendency of any cases in any court taking cognizance of crimes	Not Applicable	Not Applicable

Sd/- NALLARI KISHAN KUMAR REDDY
163-Pileru Assembly Constituency

బైక్ ర్యాలీలో డిఎస్ఆర్ యువసేన

పులివెందులలో భారీ బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల పట్టణంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నిర్వహిస్తున్న బహిరంగ సభ నేపథ్యంలో భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డిఎస్ఆర్ యువసేన అధ్యక్షుడు డేని, గజ్జల ఆది యువసేన, రాజేష్ యువసేన, రమేష్ నాయుడు యువసేన, మరక యువసేన, హఫీజ్ యువసేన ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జై జగనన్న, జై అవినాష్ అన్న అంటూ జెండాలు చేబూని కేరింతలు కొడుతూ పట్టణంలో చక్కర్లు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా, అవినాష్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యమన్నారు. వారిని గెలిపించేందుకు తామంతా సిద్ధమని కేరింతలు కొట్టారు.

పాలిసెట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక విజేత పాఠశాలకు చెందిన విద్యార్థి మద్దూరి హరీశ్వర్ బుధవారం వెలువడిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 120 మార్కులకుగానూ 117 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 84వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ లక్ష్మిదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల్లో ఖాజీపేట మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. మండల పరిధిలోని బక్కాయపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి శ్రీవాణి 120 మార్కులకుగానూ 116 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 128వ ర్యాంకు సాధించారు. మరో విద్యార్థి నాగమన్విత రెడ్డి 120 మార్కులు గానూ 105 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 774వ ర్యాంక్ సాధించారు. ఇరువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు మూలపాకు గంగాధర్‌రెడ్డి, సాయిహై స్కూల్ కరస్పాండెంట్ తవ్వా ఓబుల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఆ శాఖ ఉద్యోగుల సామాజిక సేవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం డిఇ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ ఉద్యోగస్తులు సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో డిఇఇ గురుమోహన్‌రెడ్డి, ఎఎఇ విజయలక్ష్మి, విద్యుత్ యూనియన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన విద్యుత్ అధికారులు

రబీలో తగ్గిన నూగు సాగు

ప్రజాశక్తి - చాపాడు

ఈ ఏడాది రబీ సీజన్‌లో నూగు సాగు తగ్గింది. మండల పరిధిలో వేసవి పంటగా సాగు చేసే నూగు పంట గణనీయంగా తగ్గింది. జనవరి రెండవ వారం నుంచి ఫిబ్రవరి వరకు నూగు పంటను సాగు చేపట్టేవారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో పంట సాగు పూర్తిగా తగ్గింది. సాగు చేసిన పంట ప్రస్తుతం నూర్పిడి దశలో ఉంది. గతంలో మండల పరిధిలోని సిద్ధారెడ్డిపల్లి, సోమాపురం, విశ్వనాధపురం, బద్రిపల్లి, చియ్యపాడు, సీతారామపురం, అల్లాడుపల్లె, వెంగన్నగారి పల్లె, చెండ్లూరు, రేపల్లె గ్రామాల పరిధిలో 500 ఎకరాలలో రైతులు పంటను సాగు చేసేవారు. ఈ ఏడాది గతంలో కంటే సాగు తగ్గిందని తెలుస్తోంది. కుందూ నదికి కూడా నీరు పూర్తిగా తగ్గింది. గతంలో కెసి కెనాల్‌కు మార్చి చివరి వరకు నీరు వస్తే నూగు పంట పండేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం రిజర్వాయర్ల లో నీరు లేకపోవడంతో పరిస్థితి అధ్వానంగా ఉంది.

బద్రిపల్లె వద్ద సాగులో ఉన్న నూగు పంట

వేడి తీవ్రతతో పంటకు నీరు ఎక్కువగా అవసరం. నూగు పంట సాగుకు ఎకరా కు రూ.పదివేల లోపు మాత్రమే ఖర్చు అవుతుంది. నాలుగు నుంచి ఐదు బస్తాల వరకు దిగుబడి వస్తే వేసవిలో ఖర్చులు మిగులుతాయని రైతులు పేర్కొంటున్నారు. పంట నూర్పిడి చేస్తున్నారు. దిగుబడి తగ్గిందని రైతులు సూచిస్తున్నారు.

దామోదర సంజీవయ్య ఆదర్శప్రాయుడు

ప్రజాశక్తి - వేంపల్లె

స్వతంత్ర సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య ఆదర్శ ప్రాయుడని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని కాంగ్రెస్ కార్యాలయంలో దామోదర సంజీవయ్య 52వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ సంజీవయ్య కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి, దేశానికి ఎంతో సేవ చేశారని ప్రశంసించారు. కాంగ్రెసు పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీని పటిష్ఠం చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2వ ముఖ్యమంత్రిగా దామోదర సంజీవయ్య 25 నెలలు పని చేశారన్నారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరమ్మ మంత్రి వర్గంలో కేంద్ర మంత్రిగా కూడా ఆయన పని చేసినట్లు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి తుది శ్వాస వరకు నిరాడంబరంగా, నిజాయితీగా ఉన్నారన్నారు. 38 సంవత్సరాల చిన్న వయసులో దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి అయ్యారన్నారు. సంజీవయ్య జీవించింది కేవలం 51 సంవత్సరాలే అయినా రాష్ట్ర, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, అమర్, వినయ్ పాల్గొన్నారు.

సంజీవయ్య చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - చాపాడు

ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని మైదుకూరు డిఎస్పీ వెంకటేశులు కోరారు. బుధవారం స్థానిక వైఎస్ కళ్యాణమండపంలో ఎస్ఐ కొండారెడ్డి అధ్యక్షతన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రచారాలు ముగిసే వరకు ఎన్నికల రోజున అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఘర్షణలకు, గొడవలకు పాల్పడవద్దన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పోలింగ్ ఏజెంట్లుగా విద్యావంతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఘర్షణలను ఎవరు ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రూరల్ సిఐ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నాయకులు ముఖ్యంగా యువతను అదుపులో ఉంచుకోవాలన్నారు. ఓటర్లను భయపెట్టకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఓట్లు అభ్యర్థించాలన్నారు. పోలీసు సిబ్బందికి అన్ని విధాలా సహకరించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో తుది నిర్ణయం పోలింగ్ ఆఫీసర్‌దేనని, వారి ఆదేశానుసారం నడుచుకోవాలన్నారు. మీకు న్యాయం జరగలేదనిపిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కొత్త వ్యక్తులను గ్రామాల్లోకి రానివ్వకూడదన్నారు. అనంతరం నాయకులు అడిగిన ప్రశ్నలకు డిఎస్పీ, సిఐ సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వైసిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకటేశులు

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

- మున్సిపల్ కమిషనర్ జి.రమణారెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందులను ప్లాస్టిక్ రహిత పట్టణంగా రూపొందించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలో ఉన్న వ్యాపార సంస్థల యజమానులు ప్లాస్టిక్ బదులు వాటి స్థానంలో క్లాత్ సంచులు, జనపనార సంచులను, ఇతర బయోడిగ్రేడబుల్ వంటివి వాడాలని సూచించారు. ఎవరైనా వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడితే వారికి రూ.5000 నుండి రూ.20 వేల వరకు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. వినియోగదారుడికి రూ.500 జరిమానా విధిస్తామన్నారు. పట్టణంలో ఉన్న అన్ని టిఫిన్స్ సెంటర్లు, ప్రధాన హోటల్స్‌లో ఇడ్లీ తయారు చేయుటకు క్లాత్‌ను మాత్రమే వాడాలని, ప్లాస్టిక్ ప్లేట్లకు బదులు అరటి ఆకులు, విస్తరాకులు వినియోగించాలన్నారు. వివిధ రకాల రసాయనాలు కలిగిన పదార్థాలను ఎక్కడ కూడా విక్రయించరాదని తెలిపారు. హోటళ్ల నుంచి వచ్చే చెత్తను రోడ్లపై పడవేయకుండా తడిపొడి చెత్తలుగా విభజించి మున్సిపల్ వాహనాలకు అందించి పట్టణ పరిశుభ్రతకు తోడ్పడాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు.

నేడు వైఎస్.అవినాష్‌రెడ్డి రోడ్‌షో

ప్రజాశక్తి - చక్రాయపేట

కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి గురువారం ఉదయం చక్రాయపేట మండలంలో రోడ్‌షో నిర్వహించనున్నట్లు వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఏడు గంటలకు నాగులగట్టు పల్లెలో, చక్రాయపేటలో రోడ్డు షో ఉంటుందన్నారు. అనంతరం బొజ్జవాండ్ల పల్లెలో విందు కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కుట్రలు, కుతంత్రాలను నమ్మొద్దు : ఎంపీ

ప్రజాశక్తి - సింహాద్రిపురం/లింగాల

ప్రతిపక్ష నాయకులు చెబుతున్న కుట్రలు, కుతంత్రాలను ఏమాత్రం నమ్మవద్దని వైసిపి కడప పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం, లింగాలలో బుధవారం ఆయన రోడ్డు షో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సింహాద్రిపురం మండలాన్ని అన్ని విధాలా ప్రగతి పథంలో తీసుకెళ్లిన ఘనత ఒక్క సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యంగా సింహాద్రిపురంలో నూతన పోలీస్ స్టేషన్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలు, పార్కు, విశాలమైన రోడ్లను నిర్మించారన్నారు. కొత్త బస్టాండ్ నిర్మాణంలో ఉందన్నారు. ఇటీవల కాలంలో ఓ నాయకుడు మాట్లాడుతూ సింహాద్రిపురం చుట్టూ రింగ్ రోడ్డు వేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ఆ నాయకుడు స్వగ్రామమైన కసునూరు చుట్టూ రోడ్లు వేయలేని వ్యక్తి సింహాద్రిపురంలో రింగ్ రోడ్డు వేస్తానంటే ఎంతవరకు నమ్మ శక్యమని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలతో తమ కుటుంబంలోనే చీలిక తీసుకొచ్చి, తమను ఎంతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తాము క్రిమినల్ కేసులకు దూరంగా ఉంటామన్నారు. తాను నిజాయితీగా ఉన్నానన్నారు. ఎవరు ఎన్ని చెప్పినా నమ్మవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి ఎన్నికల మండల ఇన్‌ఛార్జి వీరశివారెడ్డి, మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, అరవిందనాథరెడ్డి, కిషోర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. లింగాల కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, మాజీ ఎంపీపీ సుబ్బారెడ్డి, కడప పార్లమెంటు సెక్రెటరీ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎండల పట్ల అప్రమత్తత ముఖ్యం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల పులివెందుల పుర ప్రజలు సంరక్షించుకునేందుకు తమ పనులను ప్రతిరోజూ ఉదయం 10 గంటలలోపు ముగించుకుని ఇంటికి చేరాలని పురపాలక కమిషనర్ ఒక ప్రకటనలో సూచించారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల మధ్య బయటకు వెళ్లవద్దన్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితిలో వెళ్లాల్సివస్తే వడదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, తెల్లటి టవల్‌ను, కాటన్ దుస్తులను ధరించాలని తెలిపారు. శీతల పానీయాలు, మంచుముక్కలు తీసుకుంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యం సమస్యలు తలెత్తుతాయన్నారు. ఇంటి నుండి బయటకి వెళ్లేముందు ఒక గ్లాస్ మంచి నీరు తాగాలని సూచించారు. వీలైనన్నిసార్లు మంచి నీరు తాగడం, వెంట తీసుకెళ్లడం చాలా మంచిదన్నారు. తరచూ నిమ్మరసం, పండ్ల రసం తీసుకోవాలన్నారు. ఎండ దెబ్బకు గురయినవారు ఒఆర్ఎస్ వాడాలన్నారు. ఒఆర్ఎస్ లేకపోతే ఒక లీటరు నీటిలో చిటికెడు ఉప్పు, చారెడు పంచదార కలిపి తాగాలని సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశారని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైసిపికి అండగా మాదిగలు

పులివెందుల రూరల్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలు వైసిపికి అండగా నిలుస్తారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని వైయస్ పాల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం కృష్ణమూర్తి ఆధర్వంలో మాదిగల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మాదిగలంతా వైసిపికి అండగా నిలవాలని, మరో సారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు మాదిగలంతా కలిసికట్టుగా కృషి చేయాలనన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. బిజెపి ప్రభుత్వం 2014-2019 ఎన్నికల్లో అధికారం వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాదిగ ఉప కులాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోగా.. వర్గీకరణను పక్కదారి పట్టించడానికి మరో కమిటీ పేరుతో నరేంద్ర మోడీ కాలయాపన చేయడానికి చూస్తున్నారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్య మాదిగ, డప్పు చర్మకారుల రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాల లక్ష్మయ్య మాదిగ, ఎంసిఇఎఫ్ కన్వీనర్ శివరాం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలయ్య మాదిగ, జిల్లా ప్రచార కార్యదర్శి పుల్లయ్య, అంబకపల్లి అంజి, బాలు, మహేష్, భార్గవ, శ్రీరాములు, రవి, శివ, తేజ, శీను, గంగులయ్య, రామకృష్ణ, మడూరు మహేష్, ఈశ్వరయ్య, గంగరాజు, వేణు, రాజు పాల్గొన్నారు.

రోడ్డుపై టమోటాలు పోసి నిరసన తెలుపుతున్న రైతులు

టమోటాలు రోడ్డుపై పోసి రైతుల ధర్నా

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె టమాటోమార్కెట్ యార్డు గేటు ఎదుట రోడ్డుపై టమోటాలు పార బోసి రైతులు ధర్నా నిర్వహించారు. టమోటా వ్యాపారులు, లారీ అసోసియేషన్ నాయకుల మధ్య వివాదం చెలరేగడంతో వ్యాపారులు బుధవారం వేలం పాటను బహిష్కరించారు. బయట లారీలను అనుమతించేంత వరకు టమాటా కొనుగోలు చేసేది లేదని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు టమోటాలు పారబోసి మార్కెట్ యార్డ్ వద్ద ధర్నా చేపట్టారు. ధర్నా చేపట్టడంతో కదిరి రోడ్డులో భారీగా వాహనాల రాకపోకలు స్థంభించి పోయాయి. కిలోమీటర్ల కొద్ది వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలికిరి సభకు బందోబస్తు వెళ్లడంతో అరకొరా పోలీసులు ధర్నాను అడ్డు కోలేక పో యారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తిందని స్థానికులు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి మదనపల్లిలో సమస్య పరిష్కారానికి కృషి చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

రక్తదానం చేస్తున్న హెల్పింగ్ మైండ్స్ సభ్యులు

'తలసేమియా'చిన్నారులకు రక్తదానం

ప్రజాశక్తి-మదనపల్లి

మే 8న తలసేమియా దినోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబుబక్కర్ సిద్దిక్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా అంటే శరీరంలో రక్తహీనత, క్షీణతకు, ఎర్రరక్తకణాల లోపానికి కారణమయ్యే వ్యాధి అన్నారు. ప్రతి 20 రోజులకు ఒకసారి రక్తం కోసం ఎదురుచూస్తున్న తలసేమియా చిన్నారులు కోసం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.రక్తదాన శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు అంజాద్, ఆనంద్, కిరణ్,పవన్, నంద్యాల హరి, అన్వర్, భాను, మంజునాథ్ పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి

ప్రజాశక్తి-రామాపురం

రామాపురం తహసీల్దార్ కార్యాల యంలో టిడిపి ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు బుధవారం ఏపి భూ యజమాన్య చట్టం రద్దు చేయాలని మండల టిడిపి, జనసేన నాయకులు గంప సుబ్బ రాయుడు, దేరంగుల పిచ్చయ్య, గంప చిన్న సుబ్బ రాయుడు, రెడ్డి బాబు, రైతులు కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎపి భూ యజమాన్య చట్టం-2022 రద్దు చేయకుంటే రైతులు చాలా మంది తమ భూములను కోల్పోతారని, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న టిడిపి, జనసేన నాయకులు

విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా మారుద్దాం

జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్.రమణ

ప్రజాశక్తి - కడప

విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ అన్నారు. విద్యుత్ ప్రమాదాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. జిల్లాను విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని చెప్పారు. బుధవారం విద్యుత్ భవన్ లోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాల నివారణస్త లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈదురుగాలులు, వర్షాల వల్ల తెగిపడిన విద్యుత్ వైర్ లకు దూరంగా ఉండి సంబంధిత అధికారులకు లేదా దగ్గరలోని ఉప కేంద్రాలలో ఉండే సిబ్బందికి తెలియజేసి వారి ద్వారా మరమ్మతులు చేయించుకోవాలి అని తెలిపారు. ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 వినియోగించు కోవాలన్నారు. పొలాలలో తెగిపడిన విద్యుత్ లైను పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. విద్యుత్ ను సరైన పద్ధతిలో భద్రతా నియమాలు పాటించాలన్నారు. కాని విద్యుత్ పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. పొలాలలో ట్రాన్స్‌ఫార్మర్లకు కొంత స్థలం కేటా యించుకుని వాటి వద్దకు ఎవరు వెళ్ళవద్దని తెలియజేశారు. విద్యుత్ లైన్ల కింద బోర్లు వేయరాదని మరియు విద్యుత్ మోటార్ కు ట్రాన్స్ఫార్మర్లకు మధ్య 20 నుంచి 30 మీటర్ల దూరం ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. విద్యుత్ మోటార్ల స్విచ్ (స్టార్టర్) ఆన్ అండ్ ఆఫ్ చేసేటప్పుడు రైతులు విధిగా కాళ్లకు చెప్పులు, చేతికి రబ్బరు తొడుగు ధరించాలని చెప్పారు. ప్రమాణాలు కలిగిన విద్యుత్ వైర్లను, మోటార్లను, విద్యుత్ పరికరాలను వాడాలని తెలిపారు బహిరంగ ప్రదేశాలలో పంటపొలాలకు విద్యుత్ కంచెను ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని చెప్పారు. ఇటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇన్సులేషన్, రబ్బరు తొడుగు ఉన్న పనిముట్లను మాత్రమే విద్యుత్ మరమ్మతులకు ఉపయోగించాలని తెలిపారు. సూచనలు పాటించి విద్యుత్ ప్రమాద రహిత జిల్లాగా చేయాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఎస్ఇ రమణ

'మిట్స్' విద్యార్థులకు ఇ జర్నల్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి సమీపంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ఐఇఇఇ, ఎప్సిక్లో వారి ఆధ్వర్యంలో ఇజర్నల్స్ పై అవగాహన సదస్సును నిర్వహిం చినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చెన్నైలోని ఎప్సిక్లో ఐఇఇఇ ట్రైనింగ్ మేనేజర్ డాక్టర్ ఆర్.పెరియసామి ప్రదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, అధ్యాపకులు పరిశోధనలపై దృష్టి సారించాలని అన్నారు. పరిశోధనలకు సంబంధించిన జర్నల్స్ లైబ్రరీలో ఐఇఇఇ ఎప్సిక్లో ద్వారా పొంద వచ్చని చెప్పారు. పరిశోధన విధానాలను, పద్ధతులను వాడే విధాన్నాని వివరించారు. పరిశోధనలకు సంబంధించి జర్నల్స్ ఆన్‌లైన్ శోధన పద్ధతులను విద్యార్థులకు, అధ్యాపకులకు వివరించారు. ఆన్‌లైన్‌లో పరిశోధనలకు కావలసిన సమాచారం చాలా ఉందని, అందులో మనం విలువైన సమాచారాన్ని మాత్రమే తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువ రాజ్ మాట్లాడుతూ కళాశాలలో వివిధ పరిశోధనలకు సంవత్సరానికి కనీసం 50 లక్షలు ఖర్చు చేస్తున్నామని, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పరిశోధనలకు నగదు బహుమతులతో విద్యార్థులను, అధ్యాపకులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరు వీటిని సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ అధికారి డాక్టర్ పి.రామమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయంలో పరిశోధనలకు కావలసిన వనరులను సకాలంలో వాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీన్ శ్రీమంతు బసు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతూ ఆర్.పెరియార్‌సామి ప్రదీప్

సమాజానికి చిత్రకారుల అవసరం ఎంతో ఉంది : జెవివి

బహుమతులు పొందిన విద్యార్థులతో జెవివి నాయకులు

ప్రజాశక్తి-రాయచోటి

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం శిబిరంలో పిల్లలకు పెయింటింగ్, డ్రాయింగ్ పై శిక్షణ ఇస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక నాయకులు రాజ శేఖర్, రామయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్రలేఖన నైపుణ్యం పిల్లలకు వారి చదువుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. అంతేగాక భవిష్యత్తులో ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. పత్రికా, సినిమా, ఇంజినీరింగ్ మొదలైన రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు .జనవిజ్ఞాన వేదిక నాయకులు రాజశేఖర్ ఆధ్వర్యంలో పిల్లలకు గత పది రోజులుగా పెయింటింగ్, డ్రాయింగ్ ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు రాయచోటి మండల కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. అనంతరం డాన్స్ మాస్టర్ శివ నృత్య శిక్షణ ఇచ్చి పిల్లలను ఉత్సాహపరిచారు. వేసవి శిబిరం ముగింపు సమావేశంలో క్విజ్, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సుమిత బహుమతులు అందించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వై.సి .రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు వినోదాన్ని విజ్ఞానాన్ని అందించిన జనవిజ్ఞాన వేదిక వారిని అభినందించారు. కార్యక్రమంలో బయారెడ్డి, శేషారెడ్డి, రాజశేఖర్, వైసి రెడ్డెప్పరెడ్డి సుమిత, ఆంజనేయులు, రామయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, శివారెడ్డి ,మల్ రెడ్డి, శివ, వినయ్, ప్రకాష్ రెడ్డి, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-కడప

కడప నగర శివారులోని పద్మావతి వృద్ధాశ్రమంలో అనారోగ్యంతో మృతి చెందిన అనాథ వృద్ధురాలి మృతదేహానికి మేము సైతం సేవాసంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఆశ్రమ నిర్వాహకులు రాంబాబుస్వామి విన్నపం మేరకు సేవా సంస్థ నిర్వాహకులు వృద్ధురాలి మృతదేహానికి అంత్య క్రియలు నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడైనా అనాథలు మృతి చెందితే తమకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు కె. అయ్యవారయ్య , రాము, రామరాజు, రాజేష్, గురవయ్య, నరసింహ, నాగేశ్వరావు , పుల్లయ్య వృద్ధాశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

ఓటర్లకు పంచుతున్న రూ.8.68 లక్షలు నగదు సీజ్

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లెలో ఓటర్లకు డబ్బు పంచుతున్న కౌన్సిలర్ దగ్గర ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు బుధవారం మధ్యాహ్నం రూ.8.68లక్షల నగదును సీజ్ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిణి శ్రావణి తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె 33వ వార్డు కౌన్సిలర్ ఎంవి.రమణకు చెందిన గాయత్రి సిల్క్ హౌస్‌లో రూ.5.68,500లక్షల నగదు,7 ఓటరు స్లిప్పులు, 6 గుర్తింపు కార్డులు కలిగి, ఓటర్లకు కౌన్సిలర్ డబ్బు పంచుతుండగా సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి సిల్క్ హౌస్‌లో సోదాలు జరగా రూ.8.68 లక్షలు నగదును సీజ్ చేసి, కేసు నమోదు చేశామని తెలిపారు. పట్టుబడిన నగదును రెండవ పట్టణ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

మీరైనా నీటి సమస్యను తీర్చండి

'సుగవాసి'కి గ్రామ ప్రజల వినతి

ప్రజాశక్తి-వీరబల్లి

గడికోట గ్రామ ప్రజలకు మీరైనా నీటి సమస్యను తీర్చండి అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబును గ్రామ ప్రజలు వేడుకున్నారు. బుధవారం మండలంలోని గడికోట పంచాయతీ పీరయ్యగారిపల్లిలో ప్రసాద్‌బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి నాయకులు ఐదేళ్ల పాలనలో కనీస ప్రధానమైన నీటి సమస్యను తీర్చలేదని అన్నారు. తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించిన పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే నాయకులకు గుర్తుకొస్తామని తర్వాత మరచి పోతారని అన్నారు. శాశ్వత నీటి సమస్యను తీర్చాలని ప్రసాద్ బాబును గ్రామస్తులు కోరారు. కూటమి అధికారంలోకి వచ్చి చంద్ర బాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే నీటి సమస్య తీర్చి మీ ఊరిలో మొదటగా అడుగు పెడతామని హామీ ఇచ్చారు. మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయించి ఏర్పాటు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు తాటికుంట్ల శ్రీధర్‌రెడ్డి, నాగూర్ రెడ్డి, చంద్రారెడ్డి, సీతారామరాజు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని డి.రాచపల్లి పంచాయతీ పెద్ద మాదిగ పల్లెకు చెందిన శివ శంకర్ (23) విద్యుదాఘాతానికి గురైన శునకాన్ని కాపాడబోయి తాను విద్యుదాఘాతానికి గురయ్యాడు. బాధితుడి బంధువుల వివరాల మేరకు..మంగళవారం రాత్రి కురిసిన ఈదురు గాలులు, వర్షానికి డిష్ వైరు ప్రధాన విద్యుత్ వైర్లపై పడిందన్నారు. దాంతో డిష్ వైరుకు విద్యుత్ సరఫరా అయిందన్నారు. కింద వైర్లు పడి ఉండడంతో కుక్క అటు వైపు వెళ్లగా విద్యుత్ ఘాతానికి గురికావడంతో సమీపంలో ఉన్న శివశంకర్ చూసి తప్పించబోయి విద్యుదాఘాతానికి గురైనట్లు తెలిపారు. విద్యుదాఘాతానికి ఎడమ చేతికి, ఎడమ వీపుకు తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన శివశంకర్ ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా శివశంకర్‌కు గాయాల పాలయ్యారని బంధువులు తెలిపారు.